
ఒక్క ఐదు పైసలైనా—
పది పైసలైనా
ఉంటే ఇవ్వండి!

నేను అలా రోడ్డెంట నడుస్తున్నాను. ఏవేవో ఆలోచిస్తూ వేడుకలు చూస్తూ పోతున్నాను. నిరుద్యోగికి అనేకమైన ఆలోచనలు: ఒకొక్కసారి ఆలోచనలన్నీ తలవిండా ముసురుకొని పిచ్చివాణ్ణి చేస్తాయి. నిరుద్యోగిగా ఉన్నవాడు గాని నిరుద్యోగిగాని, కొన్ని రోజులు ఏదో ఉద్యోగంచేసి పొదుపు ఉద్యమంకింద రిట్రెంచ అయిన వాడుగాని ముడిపడని ఆలోచనలతో సతమతమవుతాడు.

"ఒక ఐదు పైసలయినా, పదిపైసలైనా ఉంటే ఇవ్వండి!" ఒక యాచకురాలి ధ్వని విని అగి ప్రక్కకు తిరిగి చూదాను. ఆమె నిలబడి ఉంది. ఆమెను చూస్తుంటే పైసలడిగింది ఆమె కాదని పించింది. వెనుదిరిగి చూశాను. ఎటు వైపు ఎవరూ లేరు. అయితే ఐదు పైసలుగాని, పదిపైసలుగాని ఉంటే ఇవ్వమని అడిగింది ఆమె అని తెలుసుకున్నాను. వెంటనే నేను "లేవు" అనిగాని "తీసుకో" అనిగాని చెప్పలేదు. ఆమె ముఖాన్ని అలాగే కొన్ని క్షణాలు పరీక్షగా చూశాను. చంకలో అబ్బాయి కనబడ్డాడు. ఆ అబ్బాయికి మూడేళ్ల వయసు ఉంటుందని అనుకున్నాను. ఆ అబ్బాయికూడా నా మొగమే చూస్తున్నాడు.

అందమనేది కళ్లనట్టే ఆకర్షిస్తుంది! ఆ అందం ఒక కురూపిలో ఉండనీ ఒక భిక్షకురాలిలో ఉండనీ. ఒక గుడ్డి కుంటి దానిలో ఉండనీ. ఒక జీర్ణ వస్త్రాభరణులలో ఉండనీ. బురదలో ఉంటేమాత్రం తామరలో పద్మాన్ని చూసి ఆనందించమా!

యౌవనకురాలైనంతమాత్రాన, ఆమె అందాన్ని చూస్తూ, అంతతొందరగా ఆమెను దాటిపోరాదనిపించింది. పైసలు ఇవ్వనీ ఇవ్వకపోనీ. కనీసం ఒక్క నిమిషమైనా ఆమెను చూడందే వెళ్లలేడు ఎవరైనాసరే.

ఆమెను చూడగానే నా పనీ అంతే అయింది. నా దగ్గర ఒక్క ఐదుపైసలో, పదిపైసలో ఉన్నాయి అపుడు. ఆ అబ్బాయి కూడా చేయి చాపి నా ముఖంలోకి చూస్తున్నాడు: మన దేశంలో యౌవన అనేది అంత చిన్న వయస్సునుండే అవసరమవుతూంది. దేశమే పెద్ద యాచకురాలైపోయింది విశాలవిశ్వంలో! అయితే ప్రజలెందుకు కాకూడదు యాచకులు! ఈ జబ్బే మన దేశాన్ని పట్టి పీడించే జబ్బు!!

నా కళ్లకి అసలు విసిగేలేదు! ఏది ఎట్లాఉన్నాసరే. అందం కనబడితే మాత్రం అడేచూస్తూంటాయి పాపం! ఆమె భిక్షకురాలు కదా. వీధిలో అలా చూస్తూంటే చూసేవారు ఏమనుకుంటారో అన్న ఇదీ కూడా లేదు! దాడిపోయిన ఆమె కళ్ల అందాన్ని నా కళ్ళు చూసి తృప్తిపడుతున్నాయి. ఆమె చెక్కిళ్ళు మాసిపోయాయి. ముక్కు పెదాలు — ఒక ముక్కలో చెప్పాలంటే - "ముద్దొచ్చు" అన్నట్టుగా ఉన్నాయి. ఆమె భుజాలు గుండ్రంగా ఉన్నాయి. చినిగిపోయిన రవికదాటు నుండి నిగు పైన వక్షోజాలు అబ్బాయికి పాలిస్తున్నాయి. ఇటా ప్రతి అంగాన్ని ఇంత పరీక్షగా చూడటం ఎంత చెడ్డపనైనా కావచ్చు, కాని పురుషుడి స్వభావం కదా: చూడలేక మాత్రం ఉండలేకపోయాను. క్షమార్హుణనుకుంటాను. "ఒక్క ఐదుపైసలైనా పదిపైసలైనా ఉంటే ఇవ్వండి!" అని ఆమె రెండవసారి అనేంత వరకూ నేను అలాగే చూశాను. ఆమె అడగకపోతే ఇంకెంత సేపు చూసేవాణ్ణో చెప్పలేను. జేబులో చేయి పెట్టి చూసే రెండు ఐదుపైసల బిళ్లలేఉన్నాయి. రెండిస్తే బాగుండదని ఒకటే యిద్దాను! అంత సేపు ఆమెను చూసి ఐదు పైసలివ్వడం బాగాలేదు. కాని ఏం చేయను!

ఆమె నన్ను దాటిపోయింది. నేను ముందుకు మూడు నాలుగు గజాలు నడచి తిరిగి చూశాను. ఆమె నా వైపు చూడలేదు. నా వైపు ఒక్కసారి చూస్తే ఏమౌనో? అనుకున్నాను. ఐదు పైసలిద్దానే! ఈ ఆలోచన రాగానే నా సంకుచిత స్వభావానికి నేనే తిట్టుకున్నాను. ఇది మానవ స్వభావమనుకున్నాను. ఎప్పుడూ మనమనుకున్నదానికి. అనుకున్నది కాకపోవడానికి మధ్య నిరంతర సంఘర్షణ జరుగుతూ వుంటుంది. విషాదమంటే ఇదే మానవుడికి. "మ్యాన్ అండ్ సూపర్ మాన్" అనే నాటకంలో ప్రఖ్యాత ఆంగ్ల నాటక కర్త "బెర్నార్డ్ షా" అదే విషయాన్ని చెబుతాడు. నేను ఎంతో దూరం నడిచి పోయినా ఆమెను అంత త్వరగా మరచిపోలేకపోయాను. కాని ఆమె నన్నుదాటి కనీసం ఒక్కసారైనా నా వైపు చూడనందుకు నన్ను మరచిపోయిందనుకున్నాను. ప్రతిరోజూ ఆమె వేలమందిని మాట్లాడిస్తుంది. అందరిని ఆమె గుర్తుంచుకోవాలంటే కష్టమైన పని. ఇంకొంచెం దూరం వెళ్లి మళ్ళీ తిరిగి చూశాను. ఆమె ఇంకెవరినో పైసలడిగింది.

అతడు ఆమె ముఖమైనా చూడకుండానే దాటి వచ్చాడు! అయితే అందరూ నావలె ఆమెను చూడరన్నమాట! నేను మంచివాణ్ణో చెడ్డవాణ్ణో నాకే తెలియదు.


• • •

నామమాత్రంగా "ఉద్యోగా లిచ్చు సంస్థ" అని పేరు పెట్టుకొని ఉన్న అఫీసుముందు నిలుచున్నాను. కొన్ని రోజుల క్రిందట ఆ ఆఫీసు ఆవరణంలో నిలబడేందుకు చోటు లేకుండా కూడా నిలబడి ఉండేవారు యువతీయువకులు రాష్ట్ర ప్రభుత్వం రిట్రెంచ్‌మెంటు ఉద్యమం ప్రారంభించిన నాటినుండి ఆ ఆఫీసు దివాలా తీసింది. ఇపుడో ప్యూను. నలుగురు గుమస్తాలు ఒక ఆఫీసర్ ఏవేవో పనులు చేసుకుంటున్నారు! అయినా నాబోటివాళ్లు ప్రతిరోజూ పది పదిహేను మందైనా ఆ ఆఫీసును దర్శనం చేసుకునిపోతారు. ఈ ఆఫీసును నామమాత్రంగా ఎందుకుంచారో అర్థంకాదు. అయినా రోజు అలవాటు ప్రకారం ఒకసారైనా ప్రొద్దున అలా ఆ ఆఫీసు ముందు నుండే పోతే కొంత ఊరట కల్గుతుంది నాకు! "ఈ రోజు ఏటుపోయావురా?" అని అన్నయ్య అడిగితే "అట్లా ఎంప్లాయిమెంటు ఆఫీసుకుపోయి. సంగతి తెలుసుకుని వచ్చా" అని చెప్పేందుకు ప్రతిరోజూ నేను రావడం తప్పదు.

సిగరెట్టు అంటించి అటుఇటూ చూస్తున్నాను. సిగరెట్టు త్రాగడం ఇప్పుడిప్పుడే అలవాటైంది. చదువుకునే రోజుల్లో అలవాటు లేకుండేది. చదివి ఏ ఉద్యోగంలేక అన్నయ్యామీద ఆధారపడుతూ వదిన రుసరుసలు చూస్తే అన్నయ్య అయిష్టతని తెలుసుకొని ఉద్యోగం లేకపోయెనే అని బాధపడుతున్న కాలంనుండి సిగరెట్టు త్రాగ



ఈ ముద్దు కథల పోటీలలో మొదటి బహుమతి పొందిన కుమారి వి. అన్నపూర్ణ గారు వీరే!



బుద్ధుని సందేశము వింటున్న భిక్షువులు చిత్రం : మొదిలి అప్పారావు

# ఒక్క ఐదు పైసలైనా- పది పైసలైనా ఉంటే ఇవ్వండి

టం అలవాటైంది. ఈ త్రాగటం అలవాటైన నాటినుండి ఎంప్లాయిమెంటు ఆఫీసుకు తిరగడానికని అన్నయ్య ఇచ్చే బస్ చార్జిలలో కొన్ని మిగల్చుకొని సిగరెట్లు కొని తాగుతున్నాను దాని వలన కొంతదూరం నడిచే అలవాటు చేసుకున్నాను. సిగరెట్లు అలవాటైనందుకు దాని వల్ల నడవటం అలవాటైనందుకు మొదట సంతోషపడ్డాను. కాని సిగరెట్లు విపరీతంగా త్రాగటం ఎంత హానికరమో ఇపుడర్థమై బాధపడుతున్నాను.

సినిమాలో హీరో పరిస్థితి క్లైమాక్స్‌కి చేరుకొనే సరికి ఎట్లా ఉంటుందో, అప్పుడు హీరో ఏఫోజులో ఉంటాడో, ఆ ఫోజుపెట్టి సిగరెట్టు పొగను గట్టిగా పీల్చి బయటకు రింగురింగులుగా ఊదాను. సిగరెట్టు ముక్కను బూటు కాలిక్రింద వేసి నలిపి వేశాను. వెధవ ఆలోచనలన్నీ వస్తుంటే మెడమీద ఎడమ చేయి అరచేతిని పెట్టుకొని ఇంటి ముఖం పట్టాను. వందఅడుగులు నడిచానో లేదో ఆఫీసు నుండి - "ఒక్క ఐదు పైసలైనా పది పైసలైనా ఉంటే ఇవ్వండి." సన్నటి స్త్రీ కంఠం వినబడింది. వెంటనే తలెత్తిచూశాను, నా ప్రక్కనే ఆమె నిలబడి ఉంది. ఆమెను చూడగానే అంత వరకు తేనెటీగల్లా ముసురుకున్న ఆలోచనలన్నీ పటాపంచలయ్యాయి. ఆమెలో ఏమాత్రం మార్పు కనిపించలేదు. సన్నటిగుడ్డలే ఉన్నాయి, ఒంటిమీద. మాటతీరు అదే. కాని ఈ రోజు చంకలో అబ్బాయి లేడు. కాని అడపొడగాను ఉంది. ఏడాది వయసుంటుంది కామోలు! అనుకున్నాను. ఆమె కెంతమంది పిల్లలూ! "ఒక్క ఐదుపైసలైనా పది పైసలైనా" యాచకురాలికి ఒకరు ఇద్దరు పిల్లాలా. ఇంకా లేరని ఎలా చెప్పేది! అసలు వీరంతా ఆమె పిల్లలేనా! అలా అనుమానమొచ్చినందుకు నన్ను నేను తిట్టుకున్నాను. ఆమె వయస్సు మీద అంత మంది పిల్లలు అనవసరమే అనిపించింది. వయస్సును ఎవరు లెక్కలోకి తీసుకుంటేనేం! చీకటి రాత్రి శిశోత్పత్తి జరుగుతూంది!! ఆమెకుపిల్లలున్నారంటే ఆమెకు భర్త ఉండాలికదా! ఆ ఆలోచన ఆమెను చిన్న చూసినపుడు అంత తొందరగా రాలేదు. పిల్లలనుకనే భర్త పోషించలేకపోయాడా, పిల్లలను కనేశక్తి, వారిని పోషించే శక్తి వేరై ఉంటాయి.

సరే, భర్తలేడనుకుందాం. మాట వరసకి పిల్లలనుకనాల్సిన అవసరం. వారిని పెంచాల్సిన అవసరం, కష్టం ఆమె కెందుకు! అనిపించింది. ఆ పిల్లలు లేకుంటే ఈ పట్నంలో నీచమైన యాచన అవసరముండేది కాదు కదా! కాని పిల్లల పోషణకి యాచన అవసరమూ లేకపోవచ్చు. ఏమో జీవితంలో ప్రతి సమస్య ఆర్థికవసరులతో ముడిపడి పోయింది రోజుల్లో - ఆర్థిక సంపాదనకి ఏదో ఒక వృత్తి చేయాల్సిందే కాని ఆమెవృత్తి...? భ్రూణహత్య మహాపాతకమని అనుకుంది ఆమె! కాని ఆ విషయాలన్నీ ఆమెనే అడిగి తెలుసుకుందామనుకున్నాను. కాని ధైర్యం చాలలేదు. ఒక్క ఐదు పైసలైనా, పది పైసలైనా ఉంటే ఇవ్వండి!' అని అంటుంది! అంతే! ఇంక ఏమీ మాట్లాడదు! మన ముఖం చూస్తుంది! పైసలిచ్చేంత వరకు మన ముఖం చూస్తూంది. పైసలివ్వగానే మన ముఖం చూడకుండానే వెళ్లిపోతూంది. కృతజ్ఞతలుకూడా చెప్పకుండానే! పైస లివ్వడానికి ప్రయత్నిస్తూ మనం ఆమెను ఎంత చూసినా ఆమె శరీరంలోని ఏఅంగాన్ని ఎంత పరీక్షగా చూసినా సిగ్గూ, బిడియంలేకుండా నిలబడి ఉంటుంది. కాని నీ చూపులు ఆమెను కదిలించలేవు. పాతికేళ్ళు కూడా సరిగా లేవు ఆమెకు. ఇల్లా ఎందుకు తయారైందో నాకు అర్థంకాలేదు, కాని ఒక్కటి అర్థమైంది, ఏదైనా బ్రతకటానికని! ఈ సారి పదిపైసల బిళ్ల తీసి ఆమె చేతిలో కాక పాపచేతిలో పెట్టాను. పాప నవ్వింది. ఆమె వెళ్ళిపోయింది ముందులా! ఆమె నవ్వలేదు. ఆమె వెళ్ళినవైపు చూస్తూ పిచ్చివాడిలా కొంతసేపు నిలుచున్నాను. "ఏమోయి దయానిధి, ఐదుపైసలో పదిపైసలో ఇచ్చి నైటు కొడ్తున్నావా నా బజారుముండకి!" అంటూ నా మిత్రుడు వెనుకాలవచ్చి నా భుజంమీద చెయ్యేసి అన్నాడు. అతడిపేరు బ్రహ్మాచారి,

నా అంత వయస్సుంటుంది అంటే పాతికేళ్ళుంటాయి. బ్రహ్మచారిమాట నాలో మంటను లేపింది. "నీకేమైనా బుద్ధి ఉందా? మీరు తిను లైవారిని పతితులు ముండలు అనడం ఏం బాగలేద"న్నాను.

"ఓహో! సంఘ సంస్కర్తలా మాట్లాడుతున్నావే?" అంటూ నన్ను ఎగతాళి చేశాడు. ఎక్కడి నుండో ఊడిపడి వెధవ మాటలు మాట్లాడితే బాగనిపించలేదు వాడితో చాలా సేపు మాట్లాడ బుద్ధికాలేదు. నేను మాట్లాడకుండానే కొంత దూరం నడిచాను. నాతోపాటు బ్రహ్మచారి వస్తూ. "దయానిధీ! నీవు వట్టి పిచ్చోడివి! కొంచెం నీవు ధైర్యం చేసి ఆమె నీ దగ్గరికి వచ్చినపుడు ఆమె భుజమ్మీద చేయి వేసి చూడు! బుగ్గమీద చిటిక వేసి చూడు! ఆమె ఏమనదు. పలకదు. నవ్వదు. కావాలంటె ఒకసారి చేసి చూడు!" అన్నాడు నవ్వుతూ బ్రహ్మచారి. బ్రహ్మచారి ముఖంలోకి చూశాను. "అయితే కావచ్చు బ్రహ్మచారీ! అంత మాత్రాన అటువంటి స్త్రీలను మనమంత నీచంగా చూడాల్సిన అవసరంలేదు మన దృష్టిలో వారిది నీచమైన వృత్తి కావచ్చు. ఆ వృత్తి వెనుకాల బలవత్తరమైన కారణాలుంటాయి. వాటిని ఆలోచిస్తే వారిని చూస్తే జాలి కల్గుతుంది. సానుభూతి చూపెట్ట బుద్ధి కల్గుతుంది! ఏదైనా మనమనుకునే దానిపై ఆధారపడి ఉంటుంది!" అని అన్నాను, నాకు తోచినట్టు. కాని నా మాటలతో బ్రహ్మచారి తృప్తి పడినట్టనిపించలేదు.

"కొత్త వాడివి. నీతో ఏమన్నా బాధగాను, హేళనగాను, హీనంగాను ఉంటుంది. నీకు అనుభవం మీద తెలుస్తుంది!" అన్నాడు బ్రహ్మచారి. నేను ఇక మాట్లాడలేదు. బ్రహ్మచారి కొంతదూరం నాతో నడిచి వాడి రూంకి వెళ్ళిపోయాడు. నేను ఇంటికి వస్తూ దారిలో బ్రహ్మచారి మాటల్ని తలచుకున్నాను. ఆమె వంటి వారు చాలా మంది ఉన్నారు. స్త్రీలు అయినంత మాత్రాన వారిని పతితలనడం. బజారు ముండలనడం మానవత అనిపించదు, అటువంటి వృత్తులు పురుషులుకూడా చేస్తున్నారు. ఇదంతా బ్రతుక్కి, ఆర్థిక సమస్యకి సంబంధం కలది!

లైట్లు వెలిగాయి వీధుల్లో. "రవీంద్రభారతి" ముందునిలబడి "నహాబత్ పహాడ్" సౌందర్యాన్ని చూస్తున్నాను. "నిజామ్ క్లబ్"లో రంగురంగుల లైట్లు వెలుగుతున్నాయి చెట్ల కొమ్మకొమ్మల్లో "అసెంబ్లీహాలు" పైని మూడురంగుల జండా మసక మసకగా కనబడ్తుంది. హోలుగోడలు పచ్చటి చెట్లలో వెన్నెల్లా మెరుస్తూంది. దూరంగా "వల్లభాయి పటేల్ విగ్రహం కనబడ్తుంది రవీంద్ర భారతిలో "చింతామణి" నాటిక ప్రదర్శనం సాగుతోంది కొంతసేపు ఆ నాటకాన్ని చూచి బయటకొచ్చి నిలుచున్నాను. దీపస్తంభం దగ్గర ఆగాను. జేబులో డబ్బెంతుందో చూసుకున్నాను. "ఒక్క ఐదు పైసలైనా పదిపైసలైనా ఉంటే



"బేలూరు శిల్పం" ఫోటో : బి. ఆర్. కె. మురళి

ఇవ్వండి!" మళ్ళీ అదేకంఠం వినబడి తలెత్తి చూశాను. ఈ మధ్య రెండుమూడు రోజుల నుండి ఆమె నాక్కనబడలేదు. ఆమెను మర్చిపోయాను. ఆమె చేతి వ్రేళ్ళను పట్టుకొని. వాలుగేళ్ళుండవచ్చు. అబ్బాయి నిలబడి ఉన్నాడు నాకు ఆశ్చర్యమేసింది. ఆమెను చూసినపుడెల్లా కలలాగనిపిస్తుంది. ఎన్నెపుడు చూసినా నూతన వ్యక్తిలాగే చూస్తుంది. ఆమెను నేను గుర్తుపట్టగలను. కాని ఆమె నన్ను ఏమాత్రం గుర్తుపట్టదు! పైస అడిగి తప్పుడు చేయకుండా నిలబడుతూంది. నేను ఏరోజుచూసినా ఒకేచీర, చినిగిపోయిన రవికె! ఆమె ప్రతిరోజు సంపాదించేది ఎటు పోతుందో నాకెం అర్థం కాలేదు బ్రహ్మచారి చెప్పింది జ్ఞాపకమొచ్చింది. అటు ఇటు చూశాను జనం తిరుగుతున్నారు కాని చెట్టు నీడ ఉండటానికని చెట్టు మొదట్లోకి వచ్చి నిలబడ్డాను. పైసలిస్తానని ఆమెతో చెప్పి ఆమెనన్ను ననుసరించింది. రూపాయితీసి ఆమె చేతిలో పెట్టాను చేతిని పట్టుకున్నాను ఆమె విడిపించుకోలేదు. భుజంమీద చెయ్యి వేసేను. నేను చేసేపని మూర్ఖమనిపించింది ఒళ్లు జల్లు మనిపించింది ఆమె నా ముఖం చూసింది. అబ్బాయి చూశాడు. వెంటనే చేతిని ఆమె భుజం మీదనుండి తీశాను. ఆమెలో చలనమే కనిపించలేదు సిగ్గుపడలేదు కొంతా క్షణాలు గడిచాయి. ఆమె వెళ్ళిపోయింది. నావైపు చూడలేదు అబ్బాయి మాత్రం ఒకసారి నావైపు తిరిగి చూశాడు. ఆమెను చూసినప్పుడల్లా ఏవేవో నూతనంగా ఆలోచించటం. చివరికి ఏదో అర్థంలేని పనిచేయటం వెర్రితనమనిపించింది నాకు. నేను చేసిన పని నాకె అసహ్యమనిపించింది. ఆమెలో ఏమాత్రం చలనం కలుగనందుకు నాకు ఆశ్చర్యమేసింది.

* * *

రాత్రి మొదటసినిమా చూసి ఇంటికిపోతూ దారిలో

పొడుగు పెరగండి!

"WHEN NATURE FAILS"

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా "హైటెక్స్" "Hytex" ఔషధం ఉపయోగిస్తే మీరు గ్యారంటీగా 2 నుంచి 6 అంగుళములవరకు పొడుగు పెరగగలరు. ఏ వయసులో వున్నా ఫరవా లేదు. స్త్రీ, పురుషులు పుచ్చుకోవచ్చు. ఒక ఫియల్ వెల (20 Tabs) రూ. 3-75. పోస్టేజి అదనం.

నెరసిన శిరోజాలను పోగొట్టుకోండి

మా నిరపాయకరమైన సువాసనగల "బాల్ కాలా తేల్" "BALA KALA TEL" తెల్లవెంట్రుకలు శాశ్వతంగా వ్రేళ్లతో సహా నల్లబడేలా చేస్తుంది. ఒక ఫియల్ వెల రూ 3-75 పోస్టేజి అదనం. 3 ఫియల్స్ వెల రూ. 7-50.

ఉత్తరములు ఆంగ్లములో వ్రాయండి.

N. B.: Correspond in English
M/s. UNITED COMMERCIAL Co,
Beat No. 29.
FLAT House No. 3883 A,W,V, II
AMBALA CANTT (N. India)



1968 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డు మీద ఏ పువ్వుం పేరైనా వ్రాసి మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోయే పన్నెండు నెలలలో జరుగు ముఖ్యసంఘటనలు, అనగా వ్యాపారంలో లాభనష్టాలు



సర్వీసులో ప్రమోషన్, ట్రాన్స్ఫర్లు, పిల్లల జననం, వివాహం, ముఖ్య సలహాలు, మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానాలు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి అదనం. ఒక తఫా చూచిన తృప్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A. J. W.) P B. No. 86
JULLUNDUR CITY


మిత్రుడు బ్రహ్మచారిని కలసిపోదామని అనుకొని బ్రహ్మచారి గదికి వెళ్ళేను. లైటును చూసి గదిలో బ్రహ్మచారి ఉన్నాడనుకొని తలుపు తట్టాను.

"ఎవరూ?" అని లోపలనుండి బ్రహ్మచారి కంఠం వినబడింది.

"దయానిధిని, తలుపుతీయి" అన్నాను.

తలుపు కొంచెం తెరిచి "ప్లీజ్ కొంచెమాగి రావోయ్" అన్నాడు బ్రహ్మచారి.

"ఎందుక" న్నాను.

"ప్లీజ్! పది నిమిషాలు మాత్రామే!" అని ప్రార్థనాపూర్వకంగా చెప్పాడు.

సరే అనుకుని, సంగతేమిటో తెలుసుకుందామనుకొని అలాకొంత దూరంవెళ్లి సిగరెట్టు అంటించాను. పది నిమిషాలు గడిచాయి. మెల్లగా బ్రహ్మచారి గదివైపు నడిచాను. నేను గదికి పది గజాల దూరంలో ఉండగా ఒక స్త్రీ తలుపు తెరచుకొని బయటపడి వెళ్ళిపోయింది. బ్రహ్మచారి పూర్తిగా తలుపు తెరచి నన్ను చూసి నవ్వుతూ "రావోయి!" అన్నాడు. నేను లోపలికి పోయాను. నేను కొంతసేపు బిత్తరపోయి మౌనంగా ఉన్న తర్వాత బ్రహ్మచారి చెప్పాడు ఆమె నన్ను కూడా చాలా సార్లు అడిగింది, "ఐదు పైసలైనా, పది పైసలైనా ఉంటె ఇవ్వండి!" అని. ఎప్పుడూ ఏమీ ఇవ్వకుండా ఇవ్వడానికి కొంత ప్రయత్నించి చూశాను. ఈ రోజు అవకాశం తీసుకొని నాతో రమ్మన్నాను. నా వెంట వచ్చింది. ఎందుకని కూడా అడగలేదు నాతో నా గదికి తీసుకొచ్చి ఆమెతో సంతోషాన్ని పొందాలనుకున్నాను. నేనెంత సల్లాపాలాడినా ఆమెలో చలనమే కనిపించలేదు. పీనుగలా ఎటు త్రిప్పితే అటే తిరిగింది. ఆమెలో నవ్వుగాని, వాంఛగాని ఏ కోశాన కనపడలేదు. పీనుగతో సరసమాడినట్లయింది! అటువంటి స్త్రీతో ఏ సంతోషాన్ని పొందగలం? ఐదు నిమిషాలు ప్రయత్నించి చూసి ఐదు రూపాయలిచ్చి పొమ్మన్నాను. వెంటనే లేచి వెళ్లిపోయింది. ప్రయోగాత్మకంగా నేర్చుకున్న మొట్టమొదటి విద్య ఇది, దయానిధీ" అంటూ ముగించాడు.

---

ఫోనులో

"శేషయ్యా! నేను పోయినట్లు ఈ వేళ పేపర్లో చూశావా?"

శేషయ్య:- "చూశాన్లే - సారీ! ఎక్కడ్నుంచీ మాట్లాడుతూంట."

---

"ఆమె కొరకింత ప్రయత్నం ఎందుకు చేశావు?" అని నేను అడిగాను.

"ఆమెను చూసినప్పటి నుండి ఆమె కావాలనిపించింది, అంతే!" అన్నాడు చప్పగా బ్రహ్మచారి.

ఇంకా నేను ఏమీ విన్పించుకోకుండా బయట పడ్డాను. రాత్రంతా బ్రహ్మచారి పని, ఆమె అంతర్యం గురించి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. ఆమె రోజుకు ఎంతోమంది దగ్గర అడుక్కుంటుంది, ఆమెను ఎంతోమందిచూస్తారు అయితే అంతా ఒకే రకంగా ఆమెను చూడరు. నాది వేరు, బ్రహ్మచారిది వేరు.

● ● ●

"కళాభవనం" లో మద్రాసు యువ చిత్రకారుల చిత్ర ప్రదర్శనను చూసి వస్తూంటగా ఆమె ఎదురైంది దారిలో. ఆమెను చూడనట్టే నేను వెళ్లి పోవటానికి ప్రయత్నించాను. ఆమె నాముందు నడుస్తున్న ఒకతణ్ణి డబ్బడిగింది. అతడు జేబులో చెయ్యి పెట్టి ఐదుపైస బిళ్ళను తీసియిచ్చి ముందుకునడిచాడు. వెంటనేనేను ఎదురయ్యాను "ఒక్క ఐదుపైసలైనా పదిపైసలైనా ఉంటే ఇవ్వండి!" అందిఆమె, పాతపాటే! నేను మొదట చూసినట్టే మొదట విన్నట్టే ఉంది. కాని ఆమె వెంట ఇప్పుడు ఇద్దరు పాపలు కనబడ్డారు. ఒకఅబ్బాయి - చంకలో చిన్న పాప ఉన్నారు! ఇద్దరు నావైపు చూశారు. పైస ఇవ్వకుండానే ముందుకు నడిచాను ఎను! మామూలుగానే ఆమె వెళ్ళిపోయింది. నేను కొంత దూరం వెళ్ళి తిరిగిచూశాను, ఆమె తిరిగి చూస్తుందేమో పిలిచి ఇద్దామనుకున్నాను! కాని ఆమె తిరిగి చూడలేదు. నేను ఒక్కణ్ణే లేనుకదా! నేను ఆమె వైపు అలాగే చూస్తున్నాను. ఆమె అట్లాగే ముందుకు నడిచి ఎవరినో అడిగింది. అతడు దాటి వచ్చాడు, మరొకణ్ణి అడిగింది. అతడిచ్చినట్లు కనబడింది. ఆమె "ఒక్క ఐదు పైసలైనా, పది పైసలైనా ఉంటే ఇవ్వండి" అంటూ అడుక్కుంటూ ముందుకు పోతూంది!!

●


అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

ఆంధ్ర & శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ,

1968 మెట్రిక్ తెలుగు టెక్స్టు పేపర్సు Rs. 2-00

(నాండిటెయిల్‌తో సహా) పుస్తకము వెల M. O. చేసినయెడల

రిజిష్టరు పోస్టులో పంపబడును.

వి. జి. యస్. పబ్లిషర్సు

అమలాపురం, తూ॥ గో॥ జిల్లా